TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 163 | మంగళవారం 27 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు

# మహారాష్ట్ర సీఎం సానుకూలం.!



**ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ వివాదాన్ని పరిష్కరించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నిరంతర ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఈరోజు (సోమవారం) ముంబైలోని సహ్యాద్రి రాష్ట్ర అతిథి గృహంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక భేటీ జరిగింది.**

ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, అధికారులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి డిజైన్‌పై చర్చించారు. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలనే తెలంగాణ ప్రతిపాదనపై చర్చించారు. 152 మీటర్ల ఎత్తులో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనం, ముంపును వివరాలతో సహా సీఎం రేవంత్‌రెడ్డి నివేదించారు. పరిహారం, పునరావాసంపై అధికారుల నివేదిక గురించి మహారాష్ట్ర సీఎంకు వివరించారు. 148 మీటర్ల ఒప్పందాన్ని పరిశీలించేందుకు సిద్ధమని ఫడ్నవీస్ తెలిపారు



### పరువునష్టం కేసులో రాహుల్

## నిర్దోషి.. సుల్తాన్‌పూర్ కోర్టు తీర్పు

పరువునష్టం కేసులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ అప్పటి బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారంటూ సుల్తాన్‌పూర్‌కు చెందిన స్థానిక బీజేపీ నేత విజయ్ మిశ్రా.. రాహుల్‌పై పరువునష్టం కేసు వేశారు. ఆ కేసు విచారణ సోమవారం సుల్తాన్‌పూర్ ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. రాహుల్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శుభం వర్మ తీర్పు వెలువరించారు. అలాగే, అదే ఏడాది బెంగళూరులో ఒక మీడియా సమావేశంలోనూ అమిత్ షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని మిశ్రా ఆరోపించారు. 2



### టైగర్ ష్రాఫ్‌పై దాడి కేసు..

## వెలుగులోకి కీలక విషయాలు

టైగర్ ష్రాఫ్‌పై దాడి కేసులో తాజాగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేసిన 11వ నిందితుడు ప్రాంజల్ ఠాక్రాల్ మార్చ్ నెలలోనే మరో కేసులో బెయిల్‌పై విడుదలయ్యాడు. బయటకు వచ్చిన వెంటనే టైగర్ ష్రాఫ్‌ను టార్గెట్ చేసుకున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలిసింది. టైగర్ ష్రాఫ్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనిల్ పండిట్ యూఎస్ నుంచే బిష్ణోయ్ గ్యాంగ్ తరఫున తన కార్యకలాపాలు సాగిస్తున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. నటుడిపై దాడికి కుట్ర పన్నింది అనిల్ పండిట్ కాగా ప్లాన్‌కు కార్యరూపం ఇచ్చే బాధ్యతను ప్రాంజల్ ఠాక్రాల్ తీసుకున్నాడు. 2



### ఖర్గే వ్యాఖ్యల దుమారం..

## దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల నిరసనలు

ప్రధాని మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీజేపీ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. ఖర్గే తన అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలంటూ కమలనాథులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు.

### రాష్ట్రంలో కరువు రావాలని

## కోరుకుంటున్న బీఆర్ఎస్ నేతలు: ఎంపీ చామల



2

రాజకీయం చేయాలనే ఆలోచనే తప్పా ప్రజలపై బీఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రేమ లేదని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కరువు రావాలని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారని విమర్శించారు. అందుకోసం అబద్ధాలను వారు ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిమాక్ లేని దివానా మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్త చేశారు.



2

### హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై

## ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం

హైదరాబాద్‌లో గంజాయి విక్రయాలపై ఈగల్ ఫోర్స్ అధికారులు ఈరోజు (సోమవారం) ఆకస్మిక దాడులు జరిపారు. ఈ తనిఖీల్లో ఎల్‌బీఎస్ నగర్‌లో ఇంటి నుంచే గంజాయి విక్రయిస్తున్న 75 ఏళ్ల షేక్ జాతెన్ బీని అరెస్ట్ చేశారు.

### వందల ఏఐ క్లౌడ్ స్టార్టప్‌లు

## కనుమరుగవుతాయి : మస్క్ హెచ్చరిక




2

ఏఐ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులతో కంప్యూటర్ చిప్‌లకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో ఏఐ సేవల కోసం డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు కంపెనీలు పోటీపడుతున్నాయి. అయితే, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టిన చిన్నచిన్న కంపెనీలకు త్వరలో కష్టకాలం వస్తుందని టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ హెచ్చరించారు.

### మీ బాధను అర్థం చేసుకుంటా.. ఢిల్లీ

## వ్యాపారులకు రాహుల్ హామీ



2

### మీవే ద్వంద్వ ప్రమాణాలు..

## బీజేపీపై కాంగ్రెస్ మండిపాటు

2





2

## 'నేను చస్తేనే బిల్లులు ఇస్తారా?'.. సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్!

# పరువునష్టం కేసులో రాహుల్ నిర్దోషి.. సుల్తాన్‌పూర్ కోర్టు తీర్పు

**ఇంటర్నెట్ డెస్క్:**

పరువునష్టం కేసులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ అప్పటి బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారంటూ సుల్తాన్‌పూర్‌కు చెందిన స్థానిక బీజేపీ నేత విజయ్ మిశ్రా.. రాహుల్‌పై పరువునష్టం కేసు వేశారు. ఆ కేసు విచారణ సోమవారం సుల్తాన్‌పూర్ ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. రాహుల్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శుభం వర్మ తీర్పు వెలువరించారు.అలాగే, అదే ఏడాది బెంగళూరులో ఒక మీడియా సమావేశంలోనూ అమిత్ షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని మిశ్రా ఆరోపించారు. హత్య కేసులో ఉన్న వ్యక్తిగా అమిత్ షాను రాహుల్ అభివర్ణించారని ఆయన పేర్కొన్నారు. కాగా.. తనపై వేసిన పరువునష్టం దావాను రాహుల్ సవాలు చేశారు. అసందర్భోచితంగా అమిత్ షాపై తాను ఆ వ్యాఖ్యలు చేశానని రాహుల్ అన్నారు. ఆయన అసందర్భోచితంగా ఆ వ్యాఖ్యలు చేసినా.. అవి అమిత్ షా పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయని మిశ్రా వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. రాహుల్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు చెప్పింది. కాగా.. ఆ ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ.. 'బీజేపీ అధ్యక్షుడు ఒక హత్య కేసులో నిందితుడిగా ఉన్నారు. ఆ విషయాన్ని భారత ప్రజలు మర్చిపోయారు. అది నిజం. నిజాయితీ, హుందాతనం గురించి మాట్లాడే పార్టీకి ఒక హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి అధ్యక్షుడిగా ఉన్నారు' అని రాహుల్ వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# టైగర్ ష్రాఫ్‌పై దాడి కేసు.. వెలుగులోకి కీలక విషయాలు

**ఇంటర్నెట్ డెస్క్:**

టైగర్ ష్రాఫ్‌పై దాడి కేసులో తాజాగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేసిన 11వ నిందితుడు ప్రాంజల్ థాక్రాల్ మార్చ్ నెలలోనే మరో కేసులో బెయిల్‌పై విడుదలయ్యాడు. బయటకు వచ్చిన వెంటనే టైగర్ ష్రాఫ్‌ను టార్గెట్ చేసుకున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలిసింది. టైగర్ ష్రాఫ్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనిల్ పండిట్ యూఎస్ నుంచే బిష్ణోయ్ గ్యాంగ్ తరఫున తన కార్యకలాపాలు సాగిస్తున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. నటుడిపై దాడికి కుట్ర పన్నింది అనిల్ పండిట్ కాగా ప్లాన్‌కు కార్యరూపం ఇచ్చే బాధ్యతను ప్రాంజల్ థాక్రాల్ తీసుకున్నాడు. షూటర్లకు నిధులు సమకూర్చడం, ఇతరత్రా సహాయాలు చేసింది థాక్రాల్ అని దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఈ దాడిలో పాల్గొన్న షూటర్‌కు థాక్రాల్ రెండో పిస్టల్ సమకూర్చాడు.

**ఎవరీ థాక్రాల్..**

22 ఏళ్ల థాక్రాల్ ఇంజినీరింగ్ డిప్లొమా పూర్తి చేశాడు. పానిపట్‌లోని ఓ వ్యాపారిపై దాడి కేసులో జైలుపాలైన థాక్రాల్ ఈ మార్చ్‌లో బెయిల్‌పై విడుదలయ్యాడు. ఆ తరువాత అనిల్ పండిట్‌తో కలిసి కుట్రకు తెరితీశాడు. పానిపట్ వ్యాపారిపై దాడి వెనుక కూడా పండిట్ ఉన్నట్టు అప్పట్లో వెలుగులోకి వచ్చింది. ఇక తాజా కేసులో పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు పండిట్, థాక్రాల్ ఓ సీక్రెట్ యాప్ ద్వారా చర్చించుకునే వారని కూడా పోలీసులు గుర్తించారు.శుక్రవారమే పోలీసులు థాక్రాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం కోర్టు అతడికి అక్టోబర్ 31 వరకూ పోలీసు కస్టడీ విధించింది. అక్టోబర్ 18న ముంబైలోని జుహూ ప్రాంతంలో నిందితులు టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. నేపాల్‌కు పారిపోయే ప్రయత్నంలో ఉన్న ముగ్గురు షూటర్లను పోలీసులు రాజస్థాన్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత మరికొందరిని అరెస్టు చేశారు.

# ఖర్గే వ్యాఖ్యల దుమారం.. దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల నిరసనలు

**ఇంటర్నెట్ డెస్క్:**

ప్రధాని మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీజేపీ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. ఖర్గే తన అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలంటూ కమలనాథులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. నిన్న (ఆదివారం) బిహార్‌లోని పట్నాలో ఓ కార్యక్రమానికి హాజరైన మల్లికార్జున ఖర్గే.. 'మోదీ కాదు.. ఆయన బాబైనా పోవాల్సిందే' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కాషాయ పార్టీ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడిపై భగ్గుమన్నారు.ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ ప్రధాన కార్యాలయాల్లో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఖర్గే దిష్టిబొమ్మలను దహనం చేశారు. అలాగే ఆయన పోస్టర్లకు నిప్పంటించి, వ్యతిరేక నినాదాలు చేశారు. బిహార్‌లో కమలనాథులు ఆందోళనలు నిర్వహించి, కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీకి ఖర్గే బహిరంగ క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు.ఈ వివాదంపై బీజేపీ అగ్ర నాయకులూ స్పందించారు. ఖర్గేను కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా విమర్శించారు. 'ఇది చాలా బాధాకరం. ఈ మొత్తం వ్యవహారంలో అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయం ఏంటంటే.. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్‌లో చిన్న స్థాయి వ్యక్తి చేయలేదు. ఏకంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చేశారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో కరువు రావాలని కోరుకుంటున్న బీఆర్ఎస్ నేతలు: ఎంపీ చామల

**హైదరాబాద్,**

రాజకీయం చేయాలనే ఆలోచనే తప్పా ప్రజలపై బీఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రేమ లేదని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కరువు రావాలని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారని విమర్శించారు. అందుకోసం అబద్ధాలను వారు ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిమాక్ లేని దివానా మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్త చేశారు.గడ్డం పెంచి పెద్ద మనిషి అయ్యానని ఆయన అనుకుంటున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. మేడిగడ్డలో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదని పెదవి విరిచారు. ఎల్ నినో నేపథ్యంలో అక్టోబర్ 28వ తేదీన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అందరి ఆలోచనల మేరకు నిర్ణయాం తీసుకుంటామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర సీఎం సానుకూలం.!

**ఇంటర్నెట్ డెస్క్,**

ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ వివాదాన్ని పరిష్కరించేందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నిరంతర ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఈరోజు (సోమవారం) ముంబైలోని సహ్యాద్రి రాష్ట్ర అతిథి గృహంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక భేటీ జరిగింది. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, అధికారులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి డిజైన్‌పై చర్చించారు. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలనే తెలంగాణ ప్రతిపాదనపై చర్చించారు. 152 మీటర్ల ఎత్తులో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనం, ముంపును వివరాలతో సహా సీఎం రేవంత్‌రెడ్డి నివేదించారు. పరిహారం, పునరావాసంపై అధికారుల నివేదిక గురించి మహారాష్ట్ర సీఎంకు వివరించారు. 148 మీటర్ల ఒప్పందాన్ని పరిశీలించేందుకు సిద్ధమని ఫడ్నవీస్ తెలిపారు. మహారాష్ట్రకు నష్టం లేకపోతే తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపు అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు 152 మీటర్ల ఎత్తు అవసరమని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ముంపు భూములకు మహారాష్ట్ర నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదిలాబాద్ గిరిజనుల సాగు, తాగునీటి అవసరాలను వివరించారు.



తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై అధ్యయనానికి అధికారుల కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపు ప్రభావంపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల అధికారుల అధ్యయనం తర్వాత తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఫడ్నవీస్‌ను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం

**హైదరాబాద్,**

హైదరాబాద్‌లో గంజాయి విక్రయాలపై ఈగల్ ఫోర్స్ అధికారులు ఈరోజు (సోమవారం) ఆకస్మిక దాడులు జరిపారు. ఈ తనిఖీల్లో ఎల్‌బీఎస్ నగర్‌లో ఇంటి నుంచే గంజాయి విక్రయిస్తున్న 75 ఏళ్ల షేక్ జాతెన్ బీని అరెస్ట్ చేశారు. నిందితురాలి ఇంట్లో 41 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమె దగ్గరి నుంచి మొత్తం 179.1 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో 70 మంది గంజాయి వినియోగదారులను గుర్తించారు. 66 మందికి వైద్య పరీక్షలు జరపగా.. ఈ పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లుగా పాజిటివ్‌గా నిర్ధారించారు.గంజాయి వినియోగదారుల్లో ముగ్గురు బాలురని, మరో 65 మందిని పునరావాస కేంద్రాలకు ఈగల్ అధికారులు తరలించారు. అలాగే, గాంధీ రిహాబిలిటేషన్ సెంటర్‌కు 45 మందిని, ఆమనగల్ కేంద్రానికి 15 మంది, కొత్తూరు కేంద్రానికి ఐదుగురిని తరలించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గంజాయి సరఫరా మూలాలు, ఇతర వ్యక్తుల పాత్రపై ఈగల్ అధికారులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితురాలు షేక్ జాతెన్ బీపై గతంలో మరో ఏడు కేసులు ఉన్నట్లు గుర్తించారు.

**గచ్చిబౌలిలో డ్రగ్స్ పట్టివేత**

అలాగే, గచ్చిబౌలిలో తెలంగాణ టాస్క్‌ఫోర్స్ టీమ్ తనిఖీలు చేసి డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఖాజాగూడా సర్వీస్ రోడ్డులో డ్రగ్స్ విక్రయిస్తుండగా ఫొటోగ్రాఫర్ ఏ. సాయిరామ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు సాయిరామ్ నుంచి 4.45 గ్రాముల వీణహీూ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. గ్రాము రూ.10 వేల చొప్పున అతడు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడి నుంచి కారు, డిజిటల్ వేయింగ్ మిషన్, 2 సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు మహేశ్‌రెడ్డి, తాండ్ర హరిశ్చంద్ర కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రికి చెందినవారిగా గుర్తించారు.

# వందల ఏఐ క్లౌడ్ స్టార్టప్‌లు కనుమరుగవుతాయి: మస్క్ హెచ్చరిక

**ఇంటర్నెట్ డెస్క్:**

ఏఐ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులతో కంప్యూటర్ చిప్‌లకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో ఏఐ సేవల కోసం డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు కంపెనీలు పోటీపడుతున్నాయి. అయితే, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టిన చిన్నచిన్న కంపెనీలకు త్వరలో కష్టకాలం వస్తుందని టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ హెచ్చరించారు. వందల ఏఐ క్లౌడ్ స్టార్టప్‌లు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన తన సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో పేర్కొన్నారు.ఏఐ డేటా సెంటర్లపై మాత్రమే ఆధారపడి ఆదాయం పొందే సంస్థలకు రుణాలు ఇచ్చేందుకు రుణదాతలు వెనుకడుగు వేస్తున్నారని మస్క్ అన్నారు. ఇతర సంస్థలకు ఏఐ చిప్‌లు, కంప్యూటింగ్ సామర్థ్యాన్ని అద్దెకు ఇచ్చే చిన్న క్లౌడ్ సేవల కంపెనీలు (నియోక్లౌడ్స్) 200కుపైగా తీవ్ర కష్టాల్లో ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఆ సంస్థల్లో చాలా వరకు కనుమరుగవుతాయని,



మిగిలినవి ఇతర కంపెనీల్లో విలీనం కావాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. 'ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు భారీగా పెట్టుబడులు అవసరమవుతాయి. అత్యాధునిక గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను (జీపీయూ) కొనుగోలు చేసి నిర్వహించేందుకు భారీ మొత్తంలో కరెంట్ కావాలి. పెట్టుబడుల కోసం రుణాలపై ఆధారపడే కంపెనీలకు ప్రస్తుతం రుణాలు ఇచ్చే కంపెనీల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లభించడం లేదు. ఆర్థిక వనరులు బాగా ఉన్న కంపెనీల వైపు మాత్రమే రుణదాతలు చూస్తున్నారు' అని మస్క్ వివరించారు.

# మీ బాధను అర్థం చేసుకుంటా.. ఢిల్లీ వ్యాపారులకు రాహుల్ హామీ

**ఇంటర్నెట్ డెస్క్:**

ఢిల్లీలో ప్రతి వ్యాపారికీ అండగా ఉంటానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారు. ఢిల్లీ వ్యాపారుల బాధను అర్థం చేసుకుంటున్నామని ఎక్స్‌లో ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం మెట్రో సేవలను నిలిపివేసి, రహదారులను మూసివేసి, దేశ రాజధాని ఢిల్లీని దిగ్బంధం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఓటు చోరీ జరిగితే ఏదీ సురక్షితం కాదన్నారు. 'మీ (వ్యాపారులు) దుకాణం, మీ పొదుపు, మీ పిల్లల భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడతాయి. ఓటుచోరీ ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నేను విజ్ఞప్తి చేస్తున్నా. ఆయనను తొలగిస్తే 30 సెకన్లలోనే ఆందోళనలు ఆగిపోతాయి' అని రాహుల్ పేర్కొన్నారు.

# మీవే ద్వంద్వ ప్రమాణాలు.. బీజేపీపై కాంగ్రెస్ మండిపాటు

**ఇంటర్నెట్ డెస్క్:**

'మోదీ కా బాప్' అంటూ బిహార్ రాజధాని పట్నాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై మంటలు చల్లారడం లేదు. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ నాన్న కూడా వెళ్లిపోతారు) అంటూ ఖర్గే చేసిన వ్ష?్యఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మొదట బీజేపీ నేతలు ఖర్గేకు కౌంటర్ వేయగా.. తాజాగా కాంగ్రెస్ నేతలు కూడా బీజేపీపై ఎదురుదాడి చేశారు. బిహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సింగ్ జయంతి సభలో ఖర్గే ప్రసంగిస్తూ సర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని మాట్లాడుతుండగా.. సభలో ఉన్న ఒక వ్యక్తి 'తిరుగుబాటు జరిగే వరకు మోదీ పదవి నుంచి దిగిపోరు' అని అరిచారు. దానికి ఖర్గే స్పందిస్తూ.. 'మోదీ నాన్న కూడా వెళ్లాల్సిందే' అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఎన్డీయే నేతలు ఖర్గేపై తీవ్రస్థాయిలో మండిపడగా.. తాజాగా కాంగ్రెస్ నేతలు కూడా బీజేపీపై ఎదురుదాడి చేశారు. బీజేపీవి ద్వంద్వ ప్రమాణాలని ఖర్గే 'ఎక్స్'లో అన్నారు.'ఈ ఏడాది ఆగస్టు 8న కాంగ్రెస్ బహిరంగ సమావేశం తర్వాత బీజేపీ, ఆర్ఎస్ఎస్ శుద్ధీకరణ పూజ చేశాయి. అలా చేయడంపై చర్యలు తీసుకుంటామని బీజేపీ నేత జేపీ నడ్డా పార్లమెంటులో హామీ ఇచ్చారు. కానీ, తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బదులుగా రాహుల్ గాంధీపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడతామని ప్రధాని నరేంద్ర మోదీ అంటారు. మరోవైపు అంటరానితనాన్ని ఆచరించే వారినే మీరు (బీజేపీ) కాపాడుతారు' అని ఖర్గే అన్నారు.

# 'నేను చస్తేనే బిల్లులు ఇస్తారా?'.. సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్!

సొంత ప్రభుత్వంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అసంతృప్తి
పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్
30 వేల మందితో దీక్షకు సిద్ధమని ప్రకటన
మంత్రుల నియోజకవర్గాలకే బిల్లులా? అంటూ ప్రశ్న
సాగునీటి కోసం పార్టీలకు అతీతంగా పోరాటం చేస్తామని వెల్లడి

తెలంగాణలో సొంత ప్రభుత్వంపైనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లులు విడుదల చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను చస్తే గానీ బిల్లులు చెల్లించరా? అంటూ ప్రశ్నించారు. అవసరమైతే 30 వేల మందితో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన అనిరుధ్‌రెడ్డి సోమవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి సహా పలు గ్రామాల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. తన నియోజకవర్గంలో పూర్తయిన పనులతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**మంత్రుల నియోజకవర్గాలకే బిల్లులు చెల్లిస్తారా?**

ప్రభుత్వం, సచివాలయం తీరుపై అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మంత్రుల నియోజకవర్గాల్లోనే బిల్లులు చెల్లిస్తారా? మిగతా ఎమ్మెల్యేల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల ఓ కాంట్రాక్టర్ చనిపోయిన తర్వాత ఆయనకు రూ.5 కోట్ల బిల్లు మంజూరు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.



సాగర్ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల రాజకీయ దివిటీ అణగారిన వర్గాల గుండె ధైర్యం సామాన్యుల రాజకీయ శిఖరము అందరి ఆత్మీయుడిగా చెదరని చరిత్ర సృష్టించిన మాజీ శాసన సభ్యులు దివంగత నేత కీ.శే గుండెబోయిన రామూర్తి యాదవ్ గారి జయంతి సందర్భంగా మా ఘన నివాళులు??????????జోహార్ గుండెబోయిన రామూర్తియాదవ్

## ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశాలకు బయలుదేరిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసన మండలి చైర్మెన్ గుత్తా శుఖేందర్ రెడ్డి



తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా శుఖేందర్ రెడ్డి ఈ రోజు ఉదయం శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశాలకు బయలుదేరి వెళ్లారుఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసన మండలి చైర్మెన్ గుత్తా శుఖేందరరెడ్డి మాట్లాడుతూ బ్రిక్స్ సమావేశాల వేదికపై తెలంగాణ గొంతును బలంగా వినిపిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను ఈ సమావేశాల్లో వివరిస్తామని తెలిపారు.అలాగే అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ ఖ్యాతిని మరింత పెంచేందుకు కృషి చేస్తామని స్పీకర్ శాసన మండలి చైర్మెన్ పేర్కొన్నారుస్పీకర్ గారి పర్యటన విజయవంతం కావాలని పలువురు ఆకాంక్షలు తెలిపారు.

## కుంకుమేశ్వరాలయ అభివృద్ధికి రూ. 5 కోట్లు: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 26, 2026)**

?పరకాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రమైన భవాని కుంకుమేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ నిధులతో మహారాజ గోపురాలు, ప్రాకార మండపాలు, మాడవీధుల నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం తరహాలో కుంకుమేశ్వర ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 16న ఈ నిధులు కేటాయించారని, పనులు పూర్తయితే ఆలయ రూపురేఖలు మారడంతో పాటు పట్టణ రూపురేఖలు సైతం మారతాయని తెలిపారు. ?ఆలయ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి అవినీతికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ ఛైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, అర్చకుడు కోమాళ్లపల్లి సంపత్‌శర్మ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డీఈ, పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఆలయ ఏవో నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్‌కుమార్, నాయకులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు, అర్చకులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా హ్యూమన్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న బుస్స తిరుపతి




?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 26, 2026)

?ఈ6 టీవీ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్‌లోని హంటర్ రోడ్ భద్రకాళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన హ్యూమన్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యుడు బుస్స తిరుపతి అవార్డు అందుకున్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు.

?రాజకీయ రంగంలో ఉంటూ ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టడం, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ వార్డు అభివృద్ధికి పాటుపడుతున్నందుకు గాను తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఈ6 టీవీ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ గౌరవాన్ని తన వార్డు ప్రజలందరికీ అంకితం ఇస్తున్నానని బుస్స తిరుపతి పేర్కొన్నారు.

# గురునానక్ మందిర్ కమాన్ ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జగ్గారెడ్డి

### సంగారెడ్డి పట్టణం లోని గురునానక్ మందిర్‌ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన జగ్గారెడ్డి

గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు





సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణవాడలో రెండు కమాన్ల నిర్మాణానికి జగ్గారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గురునానక్ మందిర్‌కు వెళ్లే ప్రవేశ మార్గంలో ఒకటి, మందిర్‌కు సమీపంలోని భవాని మందిర్ రోడ్డులో మరొక కమాన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు గురునానక్ మందిర్‌ను సందర్శించిన జగ్గారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర్ ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరలో పరిష్కరిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. మందిర్ ప్రాంగణంలో రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌కు జగ్గారెడ్డి సూచించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాలను యథాస్థానంలోనే ఉంచి అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు డాక్టర్ సర్దార్ సురేందర్ గోపి సింగ్, సర్దార్ తేజేందర్ సింగ్, సర్దార్ స్వరణ్ సింగ్, సర్దార్ సత్‌పాల్ సింగ్, డాక్టర్ సర్దార్ భరత్ సింగ్, సిక్కు గురువు గురుదేవ్ సింగ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, నరేన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజారోగ్య మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 5.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాను. ఈ పనుల్లో భాగంగా బీటీ రోడ్డు విస్తరణ, సీసీ డ్రైనేజీల నిర్మాణం, సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నాం. తద్వారా రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, మురుగునీటి పారుదల సమస్యలు తగ్గి, రాత్రివేళల్లో ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది రానున్న పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

## సాగర్ రోడ్డుపై ప్రమాదాల నివారణకు చర్యలు

**అవసరమైన చోట్ల వేగ నిరోధకాలు, జీబ్రా గీతలు, దీపాల ఏర్పాటు**

**మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు**



**నల్లగొండ, అక్టోబర్ 26 (అన్వేషనేత్రం):**

సాగర్ రోడ్డులో రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని నల్లగొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచనల మేరకు సోమవారం వైఎస్సార్ విగ్రహం నుంచి వైద్య కళాశాల వరకు రహదారిని ఆమె వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ రహదారులు, రహదారులు–భవనాల శాఖ, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వేగ నిరోధకాలు, జీబ్రా గీతలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రహదారికి ఇరువైపులా వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని ఆదేశించారు. మంత్రి సూచనల మేరకు రహదారి మధ్య నుంచి ఇరువైపులా 50 అడుగుల మేర అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. శాశ్వతంగా మధ్య విభజన కంచె ఏర్పాటు చేసే వరకు ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు ఇబ్రహీం, మామిడి కార్తీక్, పాలకూరి సంతోష్, మాజీ కౌన్సిలర్ ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య, దండంపల్లి పరుశురాం, జాతీయ రహదారులు, రహదారులు–భవనాల శాఖ, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టిజిపిఎస్సి అనలిస్ట్ గ్రేడ్- 2 పరీక్షలు

**అన్వేషనేత్రం నల్గొండ జిల్లా అక్టోబర్ 26:-**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (౨+రాజ) ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని ఎస్పీఆర్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో నిర్వహించిన అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్––2), అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కంప్యూటర్ ఆధారిత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు, అభ్యర్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. నవంబర్‌లో నిర్వహించే అవకాశం ఉన్న తదుపరి ఆన్‌లైన్ పరీక్షల కోసం జిల్లాలోని పరీక్ష కేంద్రాలను ముందుగానే పరిశీలించి సిద్ధం చేయాలని నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పరీక్షల నిర్వహణకు అనుగుణంగా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు చోరీని నిరసిస్తూ నవంబర్ 1న 'ఛలో ఢిల్లీ'




**నల్గొండ జిల్లా నుంచి 2 వేల మంది తరలింపు లక్ష్యం**

నల్గొండ, అక్టోబర్ 26 ( అన్వేషనేత్రం )ఓటర్ల జాబితాలో అక్రమాల పేరుతో ఓట్ల తొలగింపు జరిగిందని ఆరోపిస్తూ, దీనిని నిరసిస్తూ నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐసీసీ పరిశీలకుడు రాంభూపాల్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కుమ్మక్కై దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని వారు ఆరోపించారు. ఈ పరిణామం దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టువంటిదని విమర్శించారు. గత 12 ఏళ్ల మోదీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ, ఆదివాసీ వర్గాలకు ఆశించిన ప్రయోజనాలు దక్కలేదని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండటంతోనే ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఓటును కాపాడుకుందాం.. దేశాన్ని రక్షించుకుందాం' అనే నినాదంతో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించే ఇండియా కూటమి భారీ ర్యాలీకి నల్గొండ జిల్లా నుంచి సుమారు 2 వేల మందిని తరలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఓబీసీ విభాగం అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోడ స్వామి, టీపీసీసీ ప్రణాళికా సంఘం సభ్యుడు చామల శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి బాలకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గథగోని కొండయ్య, లింగాల వెంకన్న, ఎడ్ల ప్రవీణ్, అల్లంపల్లి జానయ్య, గాయం శామ్‌సుందర్ రెడ్డి, ఎదులపురి కృష్ణ, ఎల్లంపల్లి నరసింహ, మరల చంద్రారెడ్డి, మేకల సాగర్ రెడ్డి, భీమనపల్లి సైదులు, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ముంతాజ్ అలీ, ప్రధాన కార్యదర్శులు మేకల రాజేందర్ రెడ్డి, పోసిరెడ్డి సంతోష్ రెడ్డి, కుకుడాల బాలకృష్ణ, గోపిశెట్టి రాంబాబు, ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు పగిళ్ల రాజు, దామనూరి అశోక్, చర్లపల్లి గౌతమ్, చెవుగిని శ్రీనివాస్, కురుపాటి గణేష్, వేముల గోపీనాథ్, ఇందనూరి శ్రీను, సూర ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, యువజన పాల్గొన్నారు.

## దోషుల వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదు..

**మీడియా పరంగా చర్యలు తీసుకుంటాం.**

**బాధిత కుటుంబానికి స్థలము ఇల్లు మంజూరు చేస్తాం.**

**బాధితులకు తప్పక న్యాయం చేస్తాం.**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**భద్రాద్రి కొత్తగూడెం.**

అనంతుల లక్ష్మీనారాయణ ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఆదివారం రాత్రి చుంచుపల్లిలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో పద్మశాలి సంక్షేమ సంఘం పాల్వంచ కొత్తగూడెం నాయకులతో వచ్చిన బాధితులతో మాట్లాడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వెంటనే జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కు ఫోన్ చేసి అనంతుల లక్ష్మీనారాయణ ఆత్మహత్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.



నిందితులు ఎంతటి వారైనా వారి వెనుక ఎవరున్నా గాని వదిలిపెట్టకుండా సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సివిల్ సప్లై కమిషనర్తో సైతం మాట్లాడి కుటుంబానికి ఏ రకమైన ఉపాధి అవకాశాలను అందించాలో పరిశీలించాలని కోరారు. బాధితులకు ఎటువంటి గృహ సదుపాయం లాంటివి లేవని తెలుసుకొని వారికి స్థలాన్ని ఇంటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా ఎక్స్గ్రేషియాను కూడా పరిశీలిస్తామని అన్నారు. నిందితులైన జర్నలిస్టులకు సంబంధించి వారి అక్రిడేషన్లు రద్దు చేస్తామని అక్రిడేషన్లో కమిటీ లో ఉన్న వారిని సైతం మీడియా పరంగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు ఎర్రగుంట సాంబశివరావు, గుండు రవికుమార్, ఇమంది ఉదయ్ కుమార్, పిండిపోలు కన్నయ్య బొమ్మ రామ కిషోర్, వేముల సతీష్, కేదాసి నవీన్, శ్రీనివాస్, శివకుమార్, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కుల సంఘాలకు 'సర్' పట్టదా?



రెండు తెలుగు రాష్ట్రాలలో కుల సంఘాలు అనేకం ఉన్నాయి. 'సర్' వల్ల ఓటర్ల జాబితాలో అక్రమమైన మార్పులు జరిగి జాడలేకుండా పోతున్న లక్షలాది ఓట్లలో బడుగు కులాల వారివే అత్యధికం. కాని ఈ సంఘాల నాయకత్వాలలో ఎవరు కూడా ఆ సమస్యపై నోరు విప్పుతున్న జాడలు లేవు. ఇది చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్న విషయం. ఈ సంఘాలలో బిసిలవి ఉన్నాయి. ఎస్‌సిలవి ఉన్నాయి. ఎస్‌టిలవి ఉన్నాయి. ముస్లిములవి ఉన్నాయి. వీటిలో అందరికి కలిసి ఉన్నామని చెప్పుకునేవి, ఏ కులానికి ఆ కులంగా చెప్పుకునేవి ఉన్నాయి. ఒకే కులానికి చెందినవి కూడా పలు సంఘాలున్నాయి. అన్నింటిని కలిసితే కొన్ని వందలు ఉండవచ్చు. ఈ మాట అతిశయోక్తి కాదు. ఎందుకంటే, బయట సమాజంలోనే గాక, ప్రభుత్వంలో, ప్రభుత్వ సంస్థలలో, చివరకు రచయితలూ, మేధావులలోనూ కుల సంఘాలు పెట్టుకున్నారు. అందులోని మంచి చెడులేమిటి? ఇట్లా విడిపోయి ఎవరేమి సాధిస్తున్నారు? అదంతా ఆయా కులాల ప్రజల కోసమా లేక ఆ సంఘాల నాయకుల కోసమా అనే ప్రశ్నలు ఉండనే ఉన్నాయి. వాటిని కొద్ది సేపు పక్కన ఉంచితే, వీరెవరికీ 'సర్' ఎందుకు పట్టటం లేదన్నది అర్థం కాని విషయం. ఈ సమస్య కాక్రోచ్‌లతో కొత్తగా ముందుకు వచ్చింది కాదు. అంతకు కొంత కాలం ముందు నుంచే ఉంది. అక్రమ జాబితాలతో ఇప్పటికే కొన్ని అసెంబ్లీల ఎన్నికలు జరిగాయి. వచ్చే సంవత్సరం మరొక ఏడింట జరగనున్నాయి. తర్వాత లోక్‌సభ తోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జరుగుతాయి. ఆ విధంగా మొత్తం కొన్ని కోట్ల మంది తమ హక్కును కోల్పోతారు. ఇప్పటికే 13కోట్ల ఓట్లు మాయమైనట్లు లెక్కలు తేలాయి. 'సర్' తంతు ముగిసే సరికి మరెన్ని కోట్లమంది తమ ఓటింగ్ హక్కును కోల్పోతారో తెలియదు. రాజకీయాలలో 'భారతీయ ఆత్మ' ఎక్కడ? ఈ ప్రమాదకర పరిణామాలు భారత దేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా ఆందోళనను కలిగిస్తున్నాయి. దానిని పురస్కరించుకుని యువతరం తోపాటు వివిధ సంస్థలు, మేధావులు, రాజకీయ పార్టీలు ఉద్యమాలు సాగిస్తున్నాయి. వారిపై మోడీ ప్రభుత్వం రకరకాల అణచివేతలకు పాల్పడుతున్నది. ఈ వార్తలు టివిలలో, సోషల్ మీడియాలో, పత్రికలలో ప్రతిరోజు హోరెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా చీమయినా కుట్టనిది తెలుగు రాష్ట్రాల కుల సంఘాల నాయకులకు. ఇందులో ఒక విచిత్రం కూడా ఉంది. వీరంతా బడుగులకు రాజ్యాధికారమంటారు. కొందరు మరికొంత ముందుకుపోయి తమ కులానికే రాజ్యాధికారమంటారు. రాజ్యాధికారానికి, రాజకీయాధికారానికి నిర్వచనాలు ఏమిటో, రెండింటి మధ్య తేడాలు ఏమిటో ఇందులో తాము కోరుకునేది ఏమిటో వీరికి స్పష్టత ఉందా అనేది వేరే చర్చ. అందులోకి ఇక్కడ పోలేము. సందర్భం కాదు గనుక. అది అట్లుంచితే, ఎవరికి ఏ అధికారం కావాలనుకున్నా అందుకు ఆధారం తమ కులస్థులకు ఓటు హక్కు అన్నది మిగిలి ఉండటం. ఇంతకాలం గాలి నినాదాలు ఇవ్వటం మినహా తాము అనే అధికారం కోసం వీరు జరిపిన కార్యాచరణ లేదన్నది సరేసరి. తమ కులంలో కొందరిని ఓటు బ్యాంకులుగా ఉపయోగించుకుని నాయకుల అవసరాలు తీర్చుకోవటమే ఎక్కువగా కనిపిస్తుంది. అటువంటి స్థితిలో, తమ తమ కులాల ఓటర్లతో తగినంత మందికి ఓట్లు లేకుండా పోతే? కళాకారులకు సమాదరణే 'పికాసో'కు నివాళి ఘాంజవతీఅంవవఎవత్ 'సర్' ప్రక్రియ తెలుగు రాష్ట్రాలలో మొదలైనప్పటి నుంచే దాని గురించి అయోమయాలు కూడా మొదలయ్యాయి. ఫారాలను ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తారని, వాటిని నింపటంలో పౌరులకు గల సందేహాలను తీర్చి దగ్గర ఉండి నింపిస్తారని, తర్వాత వారే ఇంటింటికి వెళ్లి తీసుకుంటారని ఎన్నికల సంఘం వారు పలుమార్లు ప్రకటించారు. కాని అవన్నీ ఆడంబరపు ప్రకటనలని త్వరలోనే తేలిపోయింది. అధికారులు అన్నవి ఏవీ జరగలేదు. అసలు ఆ ఫారాలలోనే అక్కర లేని ప్రశ్నలు కొన్ని ఉన్నట్లు కూడా పరిశీలకులు ఎత్తి చూపారు. పట్టణ ప్రాంతాలలో నివసించే విద్యావంతులకే ఇటువంటి సమస్యలు ఎదురు కాగా, అవే పట్టణాలలోని దిగువ మధ్య తరగతి వారికి, పేదలకు, గ్రామీణులకు కలిగిన సమస్యల గురించి చెప్పనక్కర లేదు. విషయం ఏమంటే, ఇటువంటి తరగతుల వారే జనాభాలో అధిక సంఖ్యాకులు తిరిగి వారిలో అధిక సంఖ్యాకులు బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు. అల్పసంఖ్యాక వర్గాలను కూడా ఇందులో చేర్చినపుడు సమస్య తీవ్రత మరింత పెరిగిపోతున్నది. ఎన్నికలసమాచారం చూడండి మరిన్ని కనుగొనండి ప్రాంతీయ వార్తలు సేవ రాష్ట్ర వార్తలు సేవ వార్తలు చదవండి ఘాశ్రీంశీ =ఘుఽ – లోపాల ఆసరాతో 'సైబర్' దోపిడీ ఈ విషయాలు ఈ కులాల నాయకుల దృష్టికి రాలేదని అనగలమా? ఎంత మాత్రం కాదు. మరి ఆ విషయంలో వారు చేసింది, చేస్తున్నది ఏమిటి? తమ తమ కులాల వారి ఇళ్లకు వెళ్లి, ఫారాలు సంపాదించటంలో, నింపటంలో, అధికారులకు అందజేయటంలో వారికి గల సమస్యలను తెలుసుకోవటం, సహాయ పడటం వంటివి ఏమైనా చేశారా? అసలు అంతకన్నా ముందు, ఫారాల పంపిణీ వగైరాల దశలో ఎన్నికల సంఘం అధికారులు తాము ప్రకటించిన ప్రకారం చేయని విషయాన్ని గుర్తించి, అట్లా చేయాలని వారిని కోరారా? అవసరమైతే వత్తిడి చేశారా? రెండూ లేవు. అసలేమీ లేవు. అట్లా ఆచరణాత్మక చర్యలు లేకపోగా, కనీసం అందు గురించి పత్రికా ప్రకటనలు, మీడియా సమావేశాలు అయినా చేసినట్లు గుర్తుకు రావటం లేదు. సంస్కృతిచూడండి అందులోని ఉద్దేశం ఏమిటి? ఓట్లు కావలసింది రాజకీయ పార్టీలకు అయినందున వారే చేస్తారనుకున్నారా? లేక కాక్రోచ్ వంటి సంస్థలు ఉద్యమాలు జరిపితే ఆ పనేదో వారి ద్వారానే జరిగిపోతుంది, మనమెందుకు శ్రమ పడాలని ఆలోచించారా? లేక ఓట్లుపోగా మిగిలిన బడుగులతోనే మన రాజకీయం మనం సాగించవచ్చునన్నది ఉపాయమా? ఉన్న ఓట్ల విషయమే కాదు. కొత్త ఓటర్ల నమోదు గురించి వీరి ఆలోచనలు ఏమిటి? ఆ ప్రక్రియ ఇంకా సాగుతున్నది. ఆయా కులాలలో ఓటింగ్ వయసు వచ్చిన వారు భారీ సంఖ్యలో ఉంటారు.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు. రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఎఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు. వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

భారతీయ జనతా పార్టీ -- ఎస్సీ మోర్చా, నల్లగొండ జిల్లా





నల్లగొండ జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ బాకీ నరసింహ గారి ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మునుగోడు నియోజకవర్గ, మరిగూడ మండలం, తిరుగన్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ అంకూరి నరసింహ గారు హాజరై మహర్షి వాల్మీకి గొప్పతనాన్ని, ఆయన జీవిత విశేషాలను, సమాజానికి అందించిన అమూల్యమైన సందేశాలను వివరించారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మానవాళికి ధర్మం, సత్యం, నీతి, న్యాయం వంటి ఉన్నత విలువలను బోధిస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు శ్రీ బాకీ నరసింహ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు చెల్లం శంకర్, ఎస్సీ మోర్చ జిల్లా సీనియర్ నాయకులు గ్యార గోపాల్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి యాస అశోక్ రెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులు చినేని జాని, చిత్రం ఉదయ్, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి, దాసరి ఈశ్వర్, మండల ప్రధాన

## ఈ రోజు హైదరాబాద్ సచివాలయం లో ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని మరియు సంక్షేమశాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలసి వినతిపత్రం ఇచ్చిన.....

### తెలంగాణ మాదిగ రాష్ట్ర చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ కూసపాటి శ్రీనివాస్ వారి బృందం.....





16/11/2023న ఛలో హైదరాబాద్ గాంధీ భవన్ మెట్లపై బూట్ పాలిష్ కార్యక్రమ పోరాటం ఫలితమే తెలంగాణాలో లేదర్ పరిశ్రమలు
ఒకటి కరీంనగర్ రుక్మాపూర్ మెగా లేదర్ పార్క్ రెండు జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మెగా లేదర్ పార్క్ మంజూరు
2023 కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల గెలుపు కొరకు మద్దతుగా బూట్ పాలిష్ కార్యక్రమం పలు జిల్లాలో చేయడం జరిగింది
డిసెంబర్ 7 2023న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తరువాత
చర్మకారుల సంఘాలకు
ఇచ్చిన మాట ప్రకారం 13/01/2024 ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి పియుష్ గొయల్ గారిని కలసి తెలంగాణ కూ రెండు మెగా లేదర్ పార్కులు మంజూరు చేయాలనీ కోరగా స్పందించిన కేంద్రం మంత్రి గొయల్ 09 /09/2026
మంజూరు చేయడం జరిగింది ఆ రెండు లేదర్ పార్కులను నిర్మాణలను వేగవంతం చేయాలనీ వారు మంత్రులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది...
ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మోతే స్వామి, రాశార్ల దశరదం, బొజ్జ సైదులు, గణేష్ మోచి, వనపర్తి వెంకట్ తదితరులు పాలొగొన్నారు......




# డిండి ప్రాజెక్టుకు 0.6 టీఎంసీల నీటి కేటాయింపు హర్షణీయం

## పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించేందుకు డీకే అరుణ కృషి చేయాలి

## కృష్ణా బేసిన్‌లో పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్గొండ, అక్టోబరు 25( అన్వేషనేత్రం):డిండి ఎత్తిపోతల పథకానికి 0.6 టీఎంసీల నీటిని కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఇది ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కీలక ముందడుగని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సాగునీటి ప్రాజెక్టులు, కృష్ణా జలాల వినియోగం, డిండి, పాలమూరు--రంగారెడ్డి పథకాలపై మాట్లాడారు.

డిండి ప్రాజెక్టును రద్దు చేయాలంటూ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు సరికావని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించకుండా సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ఆమె కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదా సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. దీనివల్ల అవసరమైన నిధులు సమకూరి, పెండింగ్ పనులు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డిండి ఎత్తిపోతల పథకం కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, దశాబ్దాలుగా ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న దేవరకొండ, మునుగోడు ప్రాంతాల ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలనే లక్ష్యంతో చేపట్టిన కీలక పథకమని వివరించారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అన్నారు. నీటి వనరులను ప్రాంతాలవారీగా విభజించి వివాదాలు సృష్టించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ జిల్లా నీటిని ఆ జిల్లాలోనే వినియోగించుకోవాలనే వాదన సరైంది కాదన్నారు. ఇదే




విధానాన్ని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తే కర్ణాటక నుంచి తెలంగాణకు చుక్క నీరు కూడా వచ్చే పరిస్థితి ఉండదని వ్యాఖ్యానించారు. ఏఎంఆర్పీ ద్వారా హైదరాబాద్‌కు 30 టీఎంసీల నీటిని అందిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ, జలాల వినియోగంలో ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సుమారు 10 లక్షల ఎకరాలకు నీరందించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 7.78 లక్షల ఎకరాలకు సంబంధించిన సాగునీటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ, ఉదయసముద్రం, డిండి, దేవాదుల తదితర ప్రాజెక్టుల ద్వారా 7.58 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, పనులు పూర్తిస్థాయిలో ముగియలేదన్నారు. గత ప్రభుత్వాలు కృష్ణా బేసిన్‌లోని సాగునీటి ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఖర్చు చేసిన నిధుల్లో సగం కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు కేటాయించి ఉంటే అనేక పనులు పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు. ఎస్ఎల్‌బీసీ సొరంగానికి ప్రత్యేక ఆయకట్టు లేదని, సొరంగ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా ఎత్తిపోతల ద్వారా నీటిని అందించే ప్రతిపాదన ఉందని వివరించారు. ప్రజలకు వీలైనంత త్వరగా సాగునీరు అందించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం ఉండగా, 8.50 లక్షల ఎకరాలకు సంబంధించిన సాగునీటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. పాలమూరు ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న వలసలను అరికట్టాలంటే రైతులకు సాగునీరు అందించడం అత్యవసరమన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంత రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలు నీటి కోసం పరస్పరం వివాదాలకు దిగితే రెండు ప్రాంతాలకూ నష్టమేనని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఇరు జిల్లాల రైతాంగ ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రాల మధ్య జలవనరుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వం జరుపుతున్న చర్చలు సఫలమై రాష్ట్రానికి అనుకూలమైన ఫలితాలు రావాలని ఆకాంక్షించారు.

సాగునీటి ప్రాజెక్టుల పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులతో పాటు వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులను ఆయన అభినందించారు. రైతుల ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల కారణంగా నీటి లభ్యతపై ఏర్పడే పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు వివరించారని తెలిపారు. రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ముఖ్యంగా కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు రాజకీయ, ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి సమష్టిగా కృషి చేయాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి కోరారు.

# క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చు

## మహిళలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు..

## వైద్య పరీక్షలతో మెరుగైన చికిత్స

## డాక్టర్ రాజేశ్వరి, ప్రవీణ్ కుమార్

నల్లగొండ, అక్టోబరు 25 (అన్వేషనేత్రం): క్యాన్సర్‌పై భయాందోళనలు వీడి, ముందస్తు పరీక్షలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రాజేశ్వరి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజేశ్వరి,డాక్టర్ ప్రవీణ్ కుమార్ సంయుక్తంగా సూచించారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, వైద్యుల సూచనల మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని కోరారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. నల్లగొండ పట్టణంలోని వైద్యుల కాలనీలో ఉన్న రాజేశ్వరి ఆసుపత్రిలో హైదరాబాద్‌కు చెందిన సింధూజ ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉచిత మెగా క్యాన్సర్, గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రొమ్ము క్యాన్సర్






నిపుణురాలు డాక్టర్ శ్రుతి నీలా పర్యవేక్షణలో మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికిపైగా వైద్య పరీక్షలు చేయించుకోగా, వారికి అవసరమైన వైద్య సలహాలు అందించడంతోపాటు వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించేందుకు వైద్యులు ప్రత్యక్షంగా పరీక్షించే విధానాన్ని నల్లగొండలో అందుబాటులోకి తీసుకురావడం ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని వైద్యులు పేర్కొన్నారు. గతంలో క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడం, చికిత్స పట్ల అపోహలు, ఆసుపత్రులకు వెళ్లేందుకు భయపడటం వంటి కారణాలతో చాలామంది వ్యాధిని నిర్లక్ష్యం చేసేవారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక పరీక్షలు, చికిత్సా విధానాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపించే వరకు వేచి చూడకుండా, వయస్సు, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్యుల సలహాతో అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రాజేశ్వరి తెలిపారు. ఒక వ్యక్తికి క్యాన్సర్ సోకితే ఆ ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుందని, అందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళల్లో క్యాన్సర్‌తోపాటు గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి, తగిన వైద్య సలహాలు అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహించినట్లు వివరించారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఏఎల్ఓజీఎస్ అధ్యక్షురాలు డాక్టర్ వసంతకుమారి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, గోవర్ధన్ నీలా, లయన్స్ క్లబ్ డైమండ్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ అధ్యక్షుడు ఎర్రమధ అశోక్, ఎల్వీ యాదవ్, పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అంజిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్, బీర మోహన్ రెడ్డి, కక్కిరేని శ్రీనివాస్, సామ సంజీవ రెడ్డి, హన్ను భాయ్, కె.వి. ప్రసాద్, అశోక్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది రమేష్, హరినాథ్, స్వప్న, ఉష, విజయ, గౌతమ్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యానికే మద్దతు ధర.. నీటి ఆదాకు ప్రత్యామ్నాయ పంటలు

## ఎల్‌నినో ప్రభావంతో తక్కువ నీటితో పండే పంటల సాగుకు ప్రాధాన్యం ।

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ, అక్టోబరు 26( అన్వేషనేత్రం):**

రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశాలున్నందున వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే గిట్టుబాటు ధరతో పాటు అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2026 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్‌లో ఏ-గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 మద్దతు ధర ప్రకటించిందన్నారు. సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు.

ధాన్యంలో తాలు, తరుగు, చెత్త, మట్టిపెళ్లలు, దుమ్ము లేకుండా శుభ్రపరచి, తేమ శాతం 17లోపు ఉండేలా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అప్పుడే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు



వీలవుతుందన్నారు. ఈ ఖరీఫ్‌లో జిల్లాకు సన్న, దొడ్డు రకాలు కలిపి 6.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు వెల్లడించారు. ధాన్యం సేకరణ కోసం జిల్లావ్యాప్తంగా 399 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సన్నధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ అందేలా ప్రతి కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి, రైతులు తీసుకొచ్చే ధాన్యం రకాలను పరిశీలించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.

మార్కెట్లో సన్నధాన్యానికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో మిల్లర్లు రైతుల పొలాల వద్దకే వెళ్లి కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. దొడ్డు ధాన్యానికి ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి డిమాండ్ తక్కువగా ఉండటంతో ధర విషయంలోనూ వ్యత్యాసం ఉంటోందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికపై ముందుగానే ఆలోచించాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరికి బదులుగా కూరగాయలు, ఉద్యాన పంటలు, ఆరుతడి పంటలు సాగు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో రైతులు సమిష్టిగా సాగు చేపట్టాలని సూచించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించేందుకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో రైతు వేదికల వద్ద 'రైతు నేస్తం' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ సమావేశాలకు హాజరై సూచనలు పొందాలని, సమిష్టి వ్యవసాయం చేసేవారికి, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేవారికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు.

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ఖరీఫ్ మాదిరిగానే ఈ సీజన్‌లోనూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్నధాన్యంలో ఏడు రకాలను ప్రభుత్వం గుర్తించిందని, వాటిని పండించిన రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తోందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యతపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపాలని కోరారు.

కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు నాగరత్నం రాజు, ఆదర్శ రైతు రామిరెడ్డి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, జిల్లా సహకార అధికారి మమత, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, మార్కెటింగ్ సహాయ సంచాలకురాలు ఛాయాదేవి, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు హైమావతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం





యాదాద్రి భువనగిరి జిల్లా -- రామన్నపేట

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రామన్నపేటలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలో కొనసాగుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే గారు , ఇప్పటివరకు ఎంతమంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకున్నారు, ఎంత మంది పట్టభద్రులకు దరఖాస్తు ఫారాలు అందించారు అని వివరాలు తెలుసుకున్నారు అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారి తరఫున ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, పట్టభద్రుల నమోదు కోసం సమన్వయంతో కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులు, పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యమ సహచరులకు పరామర్శ -- చేయూత





మాదిగ ఉద్యమ సహచరులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని చేయూత అందించిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ, రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లు జనార్దన్, కవ్వంపల్లి రవి, సంపత్ తదితరులు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని దామెర గ్రామానికి చెందిన సాతూరి వెంకన్న, హుజురాబాద్ నియోజకవర్గం చెల్పూర్ గ్రామానికి చెందిన మాట్ల రమేష్ తదితరులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వారి కుటుంబాలకు నిత్యావసర సరుకులైన బియ్యాన్ని అందజేసి ఆపన్నహస్తం అందించారు.మాదిగ ఉద్యమ సహచరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అవసరమైన సమయంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని నాయకులు తెలిపారు.

ప్రపంచ మానవాళికి ధర్మం, సత్యం, న్యాయం వంటి విలువలను చాటిచెప్పిన రామాయణ మహాగ్రంథాన్ని అందించిన ఆదికవి "శ్రీ వాల్మీకి మహర్షి" జయంతి సందర్భంగా వారిని స్మరించుకుందాం..రాష్ట్ర ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు!????.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్
ి5:45 ాృవీ, 10/26/2026ి +శీశ్రీశ్రీఖ ఘఎవంష్త్ర: ప్రపంచ మానవాళికి ధర్మం, సత్యం, న్యాయం వంటి విలువలను చాటిచెప్పిన రామాయణ మహాగ్రంథాన్ని అందించిన ఆదికవి "శ్రీ వాల్మీకి మహర్షి" జయంతి సందర్భంగా వారిని స్మరించుకుందాం..రాష్ట్ర ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు????
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్




## నా ఆత్మీయ సోదరుడు నా రాజకీయ మిత్రుడు ఉప్పల్ అభివృద్ధి ప్రదాత శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



అన్నా అంటే నేనున్నా ఆపదలో అండగా ఉంటూ పేద ప్రజల పక్షాన నిలబడతా అనే నమ్మకాన్ని తన మాటల్లోనే కాదు, తన చేతల్లోనూ నిరూపించుకుంటూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రజా నాయకుడు మా పరమేశ్వర్ రెడ్డి గారునా రాజకీయ జీవితంలో మీ పరిచయం ఒక గొప్ప మలుపు. మీ స్నేహం నాకు కొండంత బలం. మీరు అందించిన ప్రోత్సాహం, సహకారం, ఆప్యాయత, రాజకీయంగా నాకు అండగా నిలిచిన తీరు నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని మధుర జ్ఞాపకాలు. మీరు నాకు చేసిన సహాయాన్ని, నాపై చూపించిన అభిమానాన్ని నా జీవితాంతం మరచిపోలేనురాజకీయాల్లో పదవులు, హోదాలు, పరిచయాలు చాలామందికి ఉండవచ్చు. కానీ కష్టకాలంలో అండగా నిలిచే మనసు, స్నేహితుడి ఎదుగుదలను కోరుకునే విశాల హృదయం, ఆత్మీయులను కుటుంబ సభ్యుల్లా ఆదరించే గొప్ప మనసున్న మహారాజు

## గవర్నర్ కోటాలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి: రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు




?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 26, 2026)

?సామాజిక సేవ, ప్రజారోగ్యం, విజ్ఞానం, సహకార ఉద్యమం మరియు అణగారిన వర్గాల సంక్షేమ రంగాల్లో విశేష సేవలందిస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణను భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం ఉదయం 10:00 గంటలకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ?రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అణగారిన వర్గాలు, పేద ప్రజల సంక్షేమం కోసం డాక్టర్ రామకృష్ణ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆయన సేవలకు గాను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. ఎస్సీ-ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ అధ్యక్షుడు కొమ్ముల బాబు, ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ ల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజా, కుల, ఉద్యోగ సంఘాల నాయకులు, మేధావులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నడికూడలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

?(నడికూడ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 26, 2026)

?నడికూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణాన్ని, వైద్య విభాగాలను ఆయన కూలంకషంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నడికూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువవుతాయని స్పష్టం చేశారు. ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందేలా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఛలో ఢిల్లీ




. వందేళ్ళ క్రితం
బ్రిటిషర్లకు వ్యతిరేకంగా సైమన్ గో బ్యాక్.
ఇప్పుడు
బ్రిటిష్ జనతా పార్టీ బీజేపీ కి వ్యతిరేకంగా సర్ జ్ఞానేష్ గో బ్యాక్
దేశ రాజధానిలో
తెలంగాణ గళం - బలం చూపిద్దాం
నవంబర్ 1, 2026
రామ్ లీలా మైదానం ఢిల్లీ
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

## విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులు సమాజసేవకు పునరంకితం కావాలి: రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి





(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 26, 2026)

విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అనుభవంతో సమాజసేవకు పునరంకితం కావాలని హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి పిలుపునిచ్చారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో 'ప్రణామ్' వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ గేమ్స్ టోర్నమెంట్స్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ముఖ్య అతిథిగా, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం ప్రభుత్వానికి, ప్రజలకు సంధానకర్తలుగా సేవలు అందించి పదవీ విరమణ పొందిన సీనియర్ సిటిజన్లు సమాజ పురోగతికి తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. అనంతరం టోర్నమెంట్‌లో భాగంగా నిర్వహించిన కారమ్స్ (సింగిల్స్, డబుల్స్), చెస్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మెమొంటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులను వయోవృద్ధుల డే కేర్ సెంటర్ సభ్యులు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. కొమురయ్య పెండ్యాల అధ్యక్షతన, బూర రాంచందర్ వ్యాఖ్యాతగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొన్నాల సంయుక్త, ప్యాట్రన్ పొన్నాల రామ్‌మోహన్, వైస్ ప్యాట్రన్ పి.వి. శ్రీనివాసరావు, లైఫ్ మెంబర్ పెండ్లి ఉపేందర్ రెడ్డి, ఎడ్ల కొమురయ్యతో పాటు సుమారు 90 మందికి పైగా విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొన్న మీ డాక్టర్. మడికొండ శ్రీను...



హైదరాబాద్ గాంధీ భవన్లో ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన వాల్మీకి మహర్షి గారి జయంతి కార్యక్రమం, దీనబంధు దర్బార్ కార్యక్రమంలో మానకొండూరు శాసన సభ్యులు, ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ చైర్మన్, దీన బంధు దర్బార్ కమిటీ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ గారితో పలు కార్యక్రమాలలో పాల్గొని మరియు టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాద పూర్వక కలిసిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ చైర్మన్, మానకొండూరు శాసన సభ్యులు, దీనబంధు దర్బార్ కమిటీ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ గారితో టిపిసిసి ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్ -చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, ఏస్సి సెల్ రాష్ట్ర నాయకులు పరశురాం, చంద్రశేఖర్, ఎచ్చ ఆర్ మోహన్, సమతా సుదర్శన్, దబ్బెట రమేష్, సోద రామకృష్ణ, కరణ్ సింగ్, అర్షం అశోక్, పుల్యాల గాంధీ, అందే గంగా జమున, తుల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

అన్వేషనేత్రం







తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో చౌళ్ళ రామారం గ్రామంలో సీసీఐ వారి ఆధ్వర్యంలో జరిగిన పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభం చేసిన తుంగతుర్తి శాసనసభ్యులుగౌరవ శ్రీ మందుల సామేలు గారు సందర్భంగా మాట్లాడుతూ 8667రూపాయలు మద్దతు ధర ప్రకటించి వున్నందున కేంద్రం ప్రభుత్వాన్ని 10000 రూపాయలు చేయాలి కేంద్ర ప్రభుత్వానికి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.








తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలోని వీణా కార్యాలయంలో మండల గ్రామపంచాయతీ కార్యక్రమాలపై సమీక్షతో పాటు, సామర్థ్య వృద్ధి (ఋజుఝుఎఈఎ దీబఋశ్రీఽఋఅస్త్ర) అంశంపై నిర్వహించిన మండల ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్న,తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, గ్రామస్థాయిలో పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## నల్గొండలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నల్గొండ పట్టణంలోని ఆర్జాలబావిలో ఏర్పాటు చేసిన 2026 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గారితో కలిసి ప్రారంభించిన నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం



నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు.



ఫిలింనగర్ డివిజన్ మహనీయుల చౌరస్తా దగ్గర ఏర్పాటుచేసిన వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ ఈ సందర్భంగా కాటూరి రమేష్ మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో ఇరవై నాలుగు వేల శ్లోకాలు, ఆరు కాండలు ఉన్న ఆదికావ్యమైన 'శ్రీమద్ రామాయణం'ను రచించిన మహాకవి మరియు ఆది కవి.



తొలుత రత్నాకరుడనే పేరుతో దారి దోపిడీలు చేసే వ్యక్తిగా ఉండేవాడు. నారద మహర్షి బోధన మరియు రామనామ జపంతో ఆయనలో పరివర్తన వచ్చి, తపస్సు ద్వారా మహర్షిగా మారాడు.
పుట్ట (వల్మీకం) నుంచి ఉద్భవించడం వల్ల ఆయనకు 'వాల్మీకి' అనే పేరు వచ్చింది.
క్రౌంచ పక్షుల జంటలో ఒక పక్షి మరణం చూసి చలించిపోయి, ఆయన నోటివెంట వెలువడిన మొదటి శ్లోకమే సంస్కృతంలో మొట్టమొదటి శ్లోమకై ప్రసిద్ధి చెందింది. అని కొనియాడారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బోయ సాయిలు గారు. బోయ రాములు గారు. బోయ బన్నప్ప గారు. గుంటి వెంకటేశ్ సాగర్ గారు. దండు లక్ష్మణ్ గారు. ఓర్సు శీను గారు. కృష్ణ గారు. హనుమంతు గారు. తదితరులు పాల్గొన్నారు,

## పట్టభద్రులకు నమస్కారం...

నల్లగొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా తానూ మరియు తమ కుటుంబ సభ్యుల గ్రాడ్యుయేట్స్ ఓట్లు నమోదు చేసుకున్న పత్రాలను స్థానిక దీూా గారు ఎంక్వయిరీ చేస్తున్న క్రమంలో అప్లై చేసుకున్న పత్రాలను చూపిస్తున్న టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్- చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను గారు. ఈ సందర్బంగా డాక్టర్. మడికొండ శ్రీను గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారికి మద్దతుగా గ్రాడ్యుయేట్స్ అందరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని,



స్థానిక శాసన సభ్యులు శ్రీ. రేవూరి ప్రకాష్ రెడ్డి గారి నాయకత్వంలో శ్రీ. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని బలపరచాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, బోడుప్పల్ డివిజన్ ఇంద్రానగర్ కాలనీలో ఈరోజు నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మకు కళ్యాణ్ కళ్యాణ్, చెంచర్ల డివిజన్





అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి,కొత్త కిషోర్ గౌడ్,జై రాములు,బి.సత్యనారాయణ యాదవ్, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏ. రాములు, తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ నియోజకవర్గం

నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో తన సేవా సౌంస్థ ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పుష్పగిరి ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కంటి సమస్యలు ఉన్న వారికి ఉచిత కళ్లజోళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. పేద ప్రజలకు కంటి వెలుగును అందించేందుకు ఉద్దీపన ఫౌండేషన్ పనిచేస్తున్నదని సర్జరీ అవసరం ఉన్న వారికి ఉచితంగా సర్జరీలు చేయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి మండల ముఖ్య నాయకులు, గ్రామ సర్పంచ్, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28న హైదరాబాదులో నిర్వహించాల్సిన మాదిగల మహా గర్జన సభ వాయిదా డిసెంబర్ లో నిర్వహణ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్




ఎమ్మార్పీఎస్ సంస్థ గత నిర్మాణాలను పూర్తి చేసుకొని ఎస్సీ సంక్షేమ పథకాల అమలు దళితులకు రావాల్సిన వాటా కోసం అక్టోబర్ 28న హైదరాబాదులో భారీ ఎత్తున మాదిగల మహాగర్జన సభను నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది కానీ రాష్ట్రవ్యాప్తంగా సంస్థ గత నిర్మాణాలు ఇంకా పూర్తి కాకపోవడం మండల జిల్లా స్థాయి కమిటీల నియామక ప్రక్రియ కొనసాగుతున్నందున అలాగే రాష్ట్రంలో ఎల్ ని నో ప్రభావం ఎక్కువగా ఉన్న కారణంగా గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడానికి ఇబ్బందులు కలుగుతాయి అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య గారి సూచనల మేరకు రాష్ట్ర కమిటీ నిర్ణయంతో ఈ మహాసభను వాయిదా వేస్తున్నాము అని రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ తెలిపారు వాయిదా వేసిన మాదిగల మహాగర్జన సభను డిసెంబర్ నెలలో అత్యంత భారీ ఎత్తున లక్షలాది మందితో హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది డిసెంబర్ నెలలో జరిగే సభకు సంబంధించిన తేదీ వేదిక త్వరలో ప్రకటిస్తాము అన్నారు కావునా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు డిసెంబర్ లో నిర్వహించే మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేయడానికి ఇప్పటి నుండే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సంఘ నిర్మాణాలు పూర్తి చేసి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘమైన మాదిగ యువసేన కమిటీలను పూర్తిస్థాయిలో నియమించి వారికి డిసెంబర్లో నిర్వహించే మహాసభకు యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత తరలివచ్చేలా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట సంజీవ ఈరగాళ్ల శంకర్ మంద ఎల్లయ్య మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







నకిరేకల్ నియోజకవర్గం

రామన్నపేట వ్యవసాయ మార్కెట్ నందు ాాజూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలో రామన్న పేట మండల తహసీల్దార్ గారు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి గారు, సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈరోజు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం ..పున్న కైలాష్ నేత

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గారి అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా భూపాల్ రెడ్డి గారు ూా × జ జ పరిశీలకులు,
వినోద్ రెడ్డి గారు ్రా జ జ ఉపాధ్యక్షుడు గార్లు వచ్చిన సందర్భముగా వారిని శాలువా తో సన్మానించిన
పోకల దేవదాస్ గారు
జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నల్లగొండ



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట






# అగార్కర్ వల్లే భువీ కంబ్యాక్ ఆగిపోయిందా?




టీమిండియా స్వింగ్ సుల్తాన్ భువనేశ్వర్ కుమార్ దాదాపు నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో భువికి చోటు దక్కడం అభిమానులకు ఊరటనిచ్చింది. అయితే ఇన్నాళ్లూ ఆయనను జట్టులోకి తీసుకోకపోవడానికి మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కరే ప్రధాన కారణమంటూ ఒక దిగ్భ్రాంతికర కథనం వెలుగులోకి వచ్చింది. అగార్కర్ పదవీ కాలం ముగియడం, ప్రజ్ఞాన్ ఓజా నేతృత్వంలోని తాత్కాలిక సెలెక్షన్ కమిటీ రావడం వెనువెంటనే జరగడంతో భువి కమ్‌బ్యాక్ సాధ్యమైంది.గత కొంతకాలంగా ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ భువనేశ్వర్ కుమార్‌ను అగార్కర్ సెలెక్షన్ కమిటీ వరుసగా పక్కన పెడుతూ వచ్చింది. భవిష్యత్తు అవసరాల కోసం కేవలం యంగ్ ఫాస్ట్ బౌలర్లను మాత్రమే ప్రోత్సహించాలని అగార్కర్ గట్టిగా భావించడమే దీనికి కారణమని తెలుస్తోంది. కమిటీలోని మాజీ పేసర్ ఆర్‌పీ సింగ్ పలుమార్లు భువీ పేరును ప్రతిపాదించినా, అగార్కర్ మద్దతు లభించకపోవడంతో ఆయన రీఎంట్రీ ఆలస్యమైందని ఆ నివేదిక పేర్కొంది. అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా తప్పుకున్న తర్వాత బీసీసీఐ ప్రజ్ఞాన్ ఓజాను తాత్కాలిక సెలెక్షన్ కమిటీ హెడ్‌గా నియమించింది. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఓజా, భువనేశ్వర్ అనుభవంపై పూర్తి నమ్మకం ఉంచి న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేని లోటును భర్తీ చేసేందుకు, అనుభవజ్ఞుడైన భువీ ఉండటం జట్టుకు ఎంతో ప్రయోజనకరమని సెలెక్టర్లు భావించారు. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో ఆర్‌సిబి వరుసగా రెండు టైటిళ్లు గెలవడంలో కీలక పాత్ర పోషించారు. భువి రీఎంట్రీ కేవలం పాత పేరు చూసి ఇచ్చినది కాదు. ఐపీఎల్ 2025లో ఆర్‌సిబి తరఫున 14 మ్యాచుల్లో 17 వికెట్లు, 2026 సీజన్‌లో 16 మ్యాచుల్లో ఏకంగా 28 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో సత్తా చాటారు. భారత్ తరఫున ఇప్పటివరకు 87 ౹20 మ్యాచ్‌ల్లో 90 వికెట్లు పడగొట్టిన భువనేశ్వర్, కొత్త బంతితో స్వింగ్ చేసే నైపుణ్యంతో మళ్లీ టీమిండియాలో మెరవడానికి సిద్ధమయ్యారు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో యంగ్ టీమ్‌తో కలిసి ఆయన న్యూజిలాండ్ సిరీస్‌లో ఆడనున్నారు. న్యూజిలాండ్ సిరీస్ కోసం శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. జట్టులో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ, అక్షర్ పటేల్, శివం దూబే, నితీష్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్థానం సంపాదించారు. ఈ యంగ్ అండ్ ఎక్స్‌పీరియన్స్ కాంబినేషన్ సిరీస్‌లో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఘనంగా వీడ్కోలు పలికాడు. అగార్కర్ హయాంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు గెలవడాన్ని గుర్తు చేసుకున్న గంభీర్.. భవిష్యత్తులో చరిత్ర అతడిని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుందని పేర్కొన్నాడు. "అజిత్ భాయ్.. మీతో కలిసి పనిచేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. మీ హయాంలో సాధించిన మూడు ఐసీసీ ట్రోఫీలే మీ నమ్మకానికి నిదర్శనం. ఎప్పుడూ జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారు. చరిత్ర మిమ్మల్ని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుంది. ధన్యవాదాలు. మీ భవిష్యత్తుకు నా హృదయపూర్వక శు భాకాంక్షలు" అని గంభీర్ 'ఎక్స్'లో పోస్టు చేశాడు. 2023 జులైలో అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడి హయాంలో భారత్ 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2024 టీ20 ప్రపంచకప్,




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




# భోగి' సినిమా నుంచి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటే సాంగ్

చార్మింగ్ స్టార్ శర్వా పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటోంది. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 1960ల ప్రారంభంలో మహారాష్ట్ర?ఆదిలాబాద్ సరిహద్దు నేపథ్యంలో సాగుతుంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా, లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. గ్రామీణ సంప్రదాయాలు, మానవ సంబంధాలు, సామాజిక పరిస్థితులతో ముడిపడిన సహజమైన పల్లెటూరి ప్రపంచాన్ని ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి ఆసక్తిని రేకెత్తించగా, తొలి పాట 'ఎగిలివారంగ' సినిమాలోని పల్లె వాతావరణంతో కూడిన సంగీత ప్రపంచాన్ని పరిచయం చేసింది. దసరాకు ఒక రోజు ముందు మేకర్స్ ఈ సినిమా నుంచి రెండో పాట 'అన్నయ్య పానం' ను విడుదల చేశారు. ఐదుగురు చెల్లెళ్లపై ఒక అన్నయ్య చూపించే నిస్వార్థమైన ప్రేమ, ఆప్యాయతలను హృద్యంగా ఆవిష్కరించే ఈ పాటతో పాటు, ప్రధాన జంట ప్రేమకథకు సంబంధించిన కొన్ని అందమైన క్షణాలను కూడా చూపించారు. పల్లెటూరి మట్టి వాసనతో కూడిన పాటలను అందించడంలో ప్రత్యేకత కలిగిన సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ పాటను మనసు ఆకట్టుకునేల స్వరపరిచారు.భావోద్వేగాల లోతుతో సాగే ఈ మెలోడీ వినగానే ఆకట్టుకుంటుంది. ఆస్కార్ విజేత, గీత రచయిత చంద్రబోస్ సాహిత్యంతో పాటకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అనురాగం, త్యాగం, విడదీయలేని అనుబంధాన్ని తన సాహిత్యంలో అందంగా ఆవిష్కరించారు. సింగర్ శ్రీకృష్ణ తన వోకల్స్ తో ఈ పాటకు ప్రాణం పోశారు. ఆయన వాయిస్ పాటలోని భావోద్వేగాలను మరింత పెంచుతుంది. కథలోని రొమాంటిక్ కోణాన్ని కూడా ఈ పాట ఆవిష్కరిస్తుంది. శర్వా, అనుపమ పరమేశ్వరన్ పాత్రల మధ్య కెమిస్ట్రీని అందంగా చూపించారు. అనీ మాస్టర్ కొరియోగ్రఫీ పాటలోని భావానికి చక్కగా సరిపోగా, సహజమైన పల్లెటూరి వాతావరణం, ఆప్యాయతతో కూడిన కుటుంబ సన్నివేశాలు విజువల్స్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. ఆకట్టుకున్నారు. నిజాయితీతో కూడిన నటనతో తన పాత్రకు భావోద్వేగాల లోతును జోడించారు.



# 'ఆది రుద్ర' సినిమా పోస్టర్ మోషన్ వీడియో రిలీజ్

ఆది సాయికుమార్ హీరోగా త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రంతో ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. దైవిక , అతీంద్రియ రహస్యాలు, ఉత్కంఠభరితమైన సస్పెన్స్ కలగలిసిన కథాంశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రశాంత్ జి. రుద్రప్ప నిర్మిస్తున్న ఈ చిత్రానికి నవరసన్ కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమాకు పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటిస్తూ ఆకట్టుకునే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి 'ఆది రుద్ర' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ పోస్టర్‌లో ఆది సాయికుమార్ త్రిశూలం పట్టుకుని, వెనక్కి తిరిగి నిలబడిన తీరు ఆకట్టుకుంటోంది. లో యాంగిల్‌లో రూపొందించిన ఈ కంపోజిషన్ ఆయన ఇంటెన్స్ ప్రజెన్స్ మరింత ప్రభావవంతంగా చూపిస్తోంది. ఆకాశాన్ని తాకేలా కనిపించే భారీ పర్వతాకార నిర్మాణంపై దుర్గామాత రూపం దర్శనమిస్తోంది. మరోవైపు, వెలుగుతున్న కాగడాలు పట్టుకున్న భారీ జనసమూహం వృత్తాకారంలో ఉన్న యజ్ఞస్థలాన్ని చుట్టుముట్టిన దృశ్యాలు పోస్టర్‌కు మరింత మిస్టరీని జోడిస్తున్నాయి. మనిషికి, అతీంద్రియ ప్రపంచం పథ్యంలో ఈ కథ సాగనుందనే ఆసక్తిని ఈ విజువల్స్ కలిగిస్తున్నాయి. 1960ల నుంచి 1990ల మధ్య కాలంలో జరిగే కథతో 'ఆది రుద్ర' తెరకెక్కుతోంది. ఈ ప్రత్యేకమైన పీరియడ్ నేపథ్యం సినిమాలోని పాత్రలు, విజువల్ స్టైల్, ఆ కాలం నాటి వాతావరణాన్ని మళ్లీ సృష్టిస్తూ, ఆసక్తికరమైన దైవిక రహస్యాన్ని మిళితం చేసి ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించాలనేది మేకర్స్ లక్ష్యం. ఈ చిత్రానికి ఏజే శెట్టి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. 'కాంతార', 'విరూపాక్ష', 'మంగళవారం', తమిళ బ్లాక్‌బస్టర్ 'మహారాజా' చిత్రాలతో గుర్తింపు పొందిన ప్రముఖ సంగీత దర్శకుడు బి. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మోషన్ వీడియోకు ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ డివైన్ వైబ్ ను అద్భుతంగా ఆవిష్కరిస్తోంది. దైవత్వం, విశ్వాసం, ఆధ్యాత్మికత, అంతుచిక్కని రహస్యాల చుట్టూ సాగే 'ఆది రుద్ర' భావోద్వేగాలు ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, ఆకట్టుకునే థియేట్రికల్ ప్రజెంటేషన్‌తో ప్రేక్షకులకు మరపురాని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుంది. ఆసక్తికరమైన కథాంశం, ప్రత్యేకమైన పీరియడ్ నేపథ్యంతో ఆది సాయికుమార్ కెరీర్‌లో విభిన్నమైన చిత్రంగా నిలవనుంది. ఈ సినిమా షూటింగ్‌ను జనవరిలో ప్రారంభించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. షూటింగ్ షెడ్యూల్, ఇతర నటీనటులు, సాంకేతిక బృందానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నారు 'ఆది రుద్ర' తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434